TMEDIA 11వ వార్షికోత్సవం 2016 - 2026
నిజం మా లక్ష్యం... ప్రజలే మా శక్తి... మీ ఆదరణ... మా ప్రేరణ... ధన్యవాదాలు!

Digital, tmedia.net.in

టీ-మీడియా

tmedia.net.in

సామాజికం.. ప్రజల పక్షం...

సంపుటి : 8
సంచిక :336
పేజీలు : 5

GSTIN: 36FDKPS1308P1ZX | Analytics ID: UA-194163459
Domain ID : DC7812B9B3101414BB98847D724E48B3A-IN

బుధవారం 09/09/2026 టీమీడియా మెయిన్ ఎడిషన్ ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ

తాతా మధు, నవీన్ రెడ్డికి ఊరట





టీమీడియా ,సెప్టెంబర్ 8 ,హైదరాబాద్:

శాసన సభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ను దూషించిన వ్యాఖ్యల కేసులో బీఆర్ఎస్ ఎమ్మెల్సీలు తాతా మధునవీన్ రెడ్డికి నాంపల్లి కోర్టులో ఊరట లభించింది. స్పీకర్ను కూలం పేరుతో పాటు, అసభ్య పదజాలంతో దూషించారని స్పీకర్ ఓఎస్డీ పొల్లెపల్లి వెంకటేశం ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఇద్దరు ఎమ్మెల్సీలపై సైఫాబాద్ పీఎస్ లో కేసు నమోదైంది.

అనంతరం ఇద్దరు ఎమ్మెల్సీల పోలీసు రిమండ్ను తిరస్కరించిన కోర్టు రూ.10 వేల చొప్పున 2 పూచీకత్తులు సమర్పించాలని ఆదేశించింది. షూరిటీలు సమర్పించాక విడుదల చేయాలని కోర్టు పోలీసులకు ఆదేశాలు జారీ చేసింది

'అన్నది నా తల్లిని



⏭ నీ తల్లిని కాదు' హరీశ్‌రావుపై స్పీకర్ ఫైర్

టీమీడియా ,సెప్టెంబర్ 8 , హైదరాబాద్ బ్యూరో :

మాజీ మంత్రి హరీశ్‌రావుపై స్పీకర్ గడ్డం ప్రసాద్ ఆగ్రహం వ్యక్తం చేశారు. తన తల్లిపై చేసిన వ్యాఖ్యలకు హరీశ్‌రావు ఏం సమాధానం చెబుతారని ప్రశ్నించారు. అన్నది తన తల్లినని, హరీశ్?రావు తల్లిని కాదని వ్యాఖ్యానించారు. ఆవేశం తనకు ఉండాలని, బీఆర్?ఎస్? నేతలకు కాదని హితవు పలికారు. బీఆర్?ఎస్ ఎమ్మెల్యేలు సబితా ఇంద్రారెడ్డి, సునీతా లక్ష్మారెడ్డిలపై జరిగిన దాడికి సంబంధించి నివేదిక రాగానే చర్యలు తీసుకుంటామన్నారు.

అంతకు ముందు మాజీ మంత్రి హరీశ్ రావు ఆవేశంతో మాట్లాడారు. తమ ఎమ్మెల్యేలు సబిత, సునీతలపై జరిగిన దాడికి ఇంకా చర్యలు తీసుకోలేదని అన్నారు. ముగ్గురు బీఆర్ఎస్ మహిళా ఎమ్మెల్యేలపై కేసు పెట్టారని పేర్కొన్నారు. గౌరవ సభ కౌరవసభగా మారిందని మండిపడ్డారు.

భావోద్వేగానికి గురైన స్పీకర్ దీంతో స్పందించిన స్పీకర్ ప్రసాద్ కుమార్ మహిళా సభ్యులంటే సభతో పాటు తనకు కూడా గౌరవం అన్నారు. మీరు చెబితే నేను వినట్లేదా? తాను మాట్లాడుతుంటే మీకు ఎందుకంత ఆవేశమని హరీశ్‌రావును స్పీకర్ ప్రశ్నించారు. "మీకు కాదు ఆవేశం నాకు ఉండాలి. మీ తల్లిని అనలేదు, నా తల్లిని అన్నారు" అని భావోద్వేగానికి గురయ్యారు. సబితా ఇంద్రారెడ్డి, సునీత, కోవా లక్ష్మిపట్ల తనకు గౌరవం ఉందని స్పీకర్ అన్నారు. వారికి జరిగిన అసౌకర్యానికి నివేదిక కావాలని ఆదేశించినట్లు తెలిపారు. రిపోర్టు రాగానే దానికి (మిగతా 3లో)

సెప్టెంబర్‌లోనూ వర్షాల లోటే



⏭ దక్షిణ ద్వీపకల్పంలో బలహీనంగానే

⏭ ఏపీలో 45 శాతం

⏭ కేరళలో 24 శాతం

టీమీడియా ,సెప్టెంబర్ 8 , ఢిల్లీ బ్యూరో:

సెప్టెంబర్ నెలలో వర్షాలు దేశవ్యాప్తంగా ఒకేలా ఉండే పరిస్థితి కనిపించడం లేదు. కొన్ని ప్రాంతాల్లో భారీ వర్షాలు కురుస్తుండగా, దక్షిణ భారతదేశంలో పలు ప్రాంతాల్లో మాత్రం వర్షాల తీవ్రత తక్కువగానే ఉంది. ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్, కేరళలో ఇప్పటికే వర్షపాత లోటు కనిపిస్తోంది. మరోవైపు తెలంగాణలో రానున్న రోజుల్లో అక్కడక్కడా వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ తెలిపింది. తాజా అంచనాల ప్రకారం దక్షిణ ద్వీపకల్పంలో రాబోయే రోజుల్లో వర్షాల పరిస్థితి ప్రాంతాల వారీగా మారనుంది.

ఏపీలో 45 శాతం వర్షపాతం లోటు

జూన్ 1 నుంచి సెప్టెంబర్ 7 వరకు నమోదైన వర్షపాతాన్ని పరిశీలిస్తే, ఆంధ్రప్రదేశ్‌లో సాధారణం కంటే 45 శాతం తక్కువ వర్షం నమోదైంది. దేశంలోని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో అధిక వర్షపాత లోటు ఉన్న ప్రాంతాల్లో ఏపీ కూడా ఉంది. రానున్న రోజుల్లో కోస్తాంధ్ర, రాయలసీమలో అక్కడక్కడా వర్షాలు కురిసే అవకాశం ఉన్నప్పటికీ రాష్ట్రవ్యాప్తంగా విస్తారమైన వర్షాలు కురిసే పరిస్థితి ప్రస్తుతానికి లేదు. అయితే వాతావరణ పరిస్థితుల్లో కీలక మార్పు చోటుచేసుకునే అవకాశం ఉంది. సెప్టెంబర్ 11 ప్రాంతంలో వాయవ్య, పశ్చిమ మధ్య బంగాళాఖాతం, ఉత్తర ఆంధ్రప్రదేశ్-- దక్షిణ ఒడిశా తీరాల సమీపంలో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని ఐఎండీ తెలిపింది.

తెలంగాణకు వరుసగా వర్ష సూచన

తెలంగాణలో రానున్న రోజుల్లో వర్షాల అవకాశాలు క్రమంగా పెరగనున్నాయి. ఐఎండీ తాజా బులెటిన్ ప్రకారం సెప్టెంబర్ 8, 9 తేదీల్లో అక్కడక్కడా తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు కురిసే అవకాశం ఉంది. సెప్టెంబర్ 10, 11 తేదీల్లో కొన్ని ప్రాంతాల్లో వర్షాలు కురిసే అవకాశముంది. ఆ తర్వాత 12 నుంచి 14 వరకు రాష్ట్రంలో చాలా ప్రాంతాల్లో వర్షాలు నమోదయ్యే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. అంటే తెలంగాణలో వెంటనే భారీ వర్షాల పరిస్థితి కాకుండా, రానున్న రోజుల్లో వర్షాల విస్తృతి పెరిగే అవకాశం కనిపిస్తోంది.

తమిళనాడుకు భారీ వర్ష సూచన

దక్షిణాదిలో మరో ముఖ్యమైన మార్పు తమిళనాడులో కనిపించనుంది. సెప్టెంబర్ 8 నుంచి 14 వరకు తమిళనాడు, పుదుచ్చేరి, కారైకాల్‌లో అక్కడక్కడా వర్షాలు కురిసే అవకాశం ఉంది. ముఖ్యంగా సెప్టెంబర్ 11, 12 తేదీల్లో భారీ వర్షాలు (మిగతా 3లో)

తాతా మధు, నవీన్‌కుమార్‌రెడ్డి సస్పెండ్




⏭ ప్రకటించిన మండలి ఛైర్మన్

టీమీడియా ,సెప్టెంబర్ 8 , హైదరాబాద్ బ్యూరో :

శాసనసభ స్పీకర్‌పై అనుచిత వ్యాఖ్యల వ్యవహారంలో బీఆర్ఎస్ ఎమ్మెల్సీలు తాతా మధు, నవీన్‌కుమార్‌రెడ్డిపై మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి సస్పెన్షన్ వేటు వేశారు. ఇద్దరినీ సస్పెండ్ చేయాలని శాసనమండలిలో మంత్రి శ్రీధర్‌బాబు తీర్మానం ప్రవేశపెట్టారు. దీనిపై మూజువాణి పద్ధతిలో ఓటింగ్ నిర్వహించిన ఛైర్మన్ సెషన్ మొత్తానికి ఇద్దరు ఎమ్మెల్సీలను సస్పెండ్ చేసినట్లు ప్రకటించారు. అనంతరం మండలి వాయిదా పడింది.తీర్మానానికి అసెంబ్లీ ఆమోదం : అంతకుముందు సభాపతి గౌరవానికి భంగం కలిగించే వ్యాఖ్యలు చేసిన తాతా మధు, నవీన్‌రెడ్డిపై క్రమశిక్షణ చర్యలకు సిఫార్సు చేస్తూ చేసిన తీర్మానానికి అసెంబ్లీ ఆమోదం తెలిపింది. వైద్యారోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ తీర్మానం ప్రతిపాదించారు. స్పీకర్‌పై తాతా మధు, నవీన్‌కుమార్ రెడ్డి దూషణలను సభ తీవ్రంగా ఖండిస్తోందని, సభా మర్యాదలకు విరుద్ధమైన వ్యాఖ్యలపై నిరసన తెలుపుతోందని, మహిళల ఎదుట అసభ్యకరంగా ప్రవర్తించడాన్ని ఖండిస్తోందని సభ తెలిపింది.బీఆర్ఎస్ సభ్యుల అనుచిత ప్రవర్తనను ఆ పార్టీ అధినేత కేసీఆర్ బాధ్యత తీసుకోవాలని, శాసనసభాపతికి కేసీఆర్ బేషరతుగా క్షమాపణ చెప్పాలని, నిబంధనలకు అనుగుణంగా (మిగతా 2లో)

అమెరికాలో మధ్యంతర ఎన్నికలు




⏭ డెమొక్రాట్ల వైపు భారతీయ అమెరికన్ల మొగ్గు

టీమీడియా ,సెప్టెంబర్ 8 , ఢిల్లీ బ్యూరో :

అమెరికా మధ్యంతర ఎన్నికలు సమీపిస్తున్న వేళ భారతీయ- అమెరికన్ ఓటర్లలో ఎక్కువ మంది డెమొక్రటిక్ పార్టీ వైపు మొగ్గుచూపుతున్నట్లు తాజా సర్వే వెల్లడించింది. రాజకీయ అసలట ఉన్నప్పటికీ, ఎన్నికల్లో తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు అసియా, పసిఫిక్ ఐలాండర్ అమెరికన్ సముదాయాల ఓటర్లు ఆసక్తి చూపుతున్నట్లు తెలిపింది. ఏషియన్ అండ్ పసిఫిక్ ఐలాండర్ అమెరికన్ ఓటు (ూ్రాxూాఎశీవ) నిర్వహించిన సర్వేలో ఈ విషయాలను పేర్కొంది.నవంబర్ 3న జరగనున్న మధ్యంతర ఎన్నికల్లో 435 కాంగ్రెస్ స్థానాలు, 35 సెనేట్ స్థానాలతో పాటు పలు స్థానిక ప్రభుత్వ పదవులకు ఎన్నికలు జరగనున్నాయి. సర్వేలో పాల్గొన్న భారతీయ- అమెరికన్ ఓటర్లలో 66 శాతం మంది కాంగ్రెస్, సెనేట్ ఎన్నికల్లో డెమొక్రటిక్ అభ్యర్థులకు ఓటు వేస్తామని తెలిపారు. కాంగ్రెస్ ఎన్నికల్లో 18 శాతం మంది రిపబ్లికన్ అభ్యర్థులకు మద్దతు ఇస్తామని చెప్పారు. సెనేట్ ఎన్నికల్లో ఆ పార్టీకి 22 శాతం మంది మద్దతు తెలిపారు. రెండు ప్రధాన రాజకీయ పార్టీల నుంచి ఆశించిన స్థాయిలో ప్రచారం, సంప్రదింపులు జరగలేదని ఓటర్లు తెలిపినట్లు పేర్కొంది. సర్వేలో పాల్గొన్న ఆసియా అమెరికన్ ఓటర్లలో 42 శాతం మంది తమను డెమొక్రటిక్ పార్టీ సంప్రదించలేదని చెప్పారు. మరోవైపు 58 శాతం మంది రిపబ్లికన్ పార్టీ నుంచి కూడా తమను సంప్రదించలేదని తెలిపారు. అయినప్పటికీ ఏషియన్ అమెరికన్, పసిఫిక్ ఐలాండర్ ఓటర్లలో ఓటింగ్‌పై ఆసక్తి ఎక్కువగా ఉన్నట్లు సర్వే తెలిపింది. 90 శాతానికి పైగా నమోదైన ఓటర్లు మధ్యంతర ఎన్నికల్లో ఓటు వేయాలని భావిస్తున్నట్లు వెల్లడించారు.

మోదీ వేదిక వద్ద తుపాకీ కలకలం



⏭ ఇద్దరు నిందితులు అరెస్టు

టీమీడియా ,సెప్టెంబర్ 8 , ముంబయి :

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ముంబయి పర్యటన నేపథ్యంలో కీలక పరిణామం జరిగింది. మోదీ పాల్గొనే కార్యక్రమం వేదిక వద్ద అనుమానస్పందంగా తిరుగుతున్న ఇద్దరు వ్యక్తులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి నకిలీ పీఎంఓ ఐడీ కార్డు, ఒక తుపాకిని స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటనతో ప్రధాని రాకకు ముందే ముంబయిలో హై అలర్ట్ ప్రకటించారు. సోమవారం రాత్రి భద్రతా దళాలు ప్రోటోకాల్ డ్రిల్ నిర్వహిస్తుండగా ఈ ఘటన జరిగింది.

మంగళవారం సాయంత్రం ముంబయిలోని బాంద్రా-కుర్లా కాంప్లెక్స్(బీకేసీ) ప్రాంతంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మోదీ పాల్గొనాల్సి ఉంది. అయితే, వేదిక వద్ద ప్రధాన మంత్రి కార్యాలయానికి చెందిన అధికారిగా చెప్పుకుంటూ తిరుగుతున్న వ్యక్తులు బీకేసీలోని నీతా ముఖేశ్? అంబానీ కల్చరల్ సెంటర్‌లోకి ప్రవేశించారు. అక్కడే విధులు నిర్వర్తిస్తున్న భద్రతా సిబ్బంది వారిద్దరి అనుమానాస్పద ప్రవర్తనను గమనించి అడ్డుకున్నారు. వారివద్ద ఉన్న ఐడీ కార్డులను (మిగతా 2లో)

విహారయాత్రగా డైరెక్టర్ల ఎడ్యుకేషనల్ టూర్ ?



● సొసైటీ నిధుల

వినియోగంపై అనుమానాలు

టీ మీడియా సె,ప్టెంబర్ 8, రుద్రంపూర్ :

పీవీకే--5 ఇంక్లైన్ క్రెడిట్ సొసైటీ నిధుల వినియోగంపై మరోసారి ప్రశ్నలు తలెత్తుతున్నాయి. సొసైటీ తరగతుల్లో “ఎడ్యుకేషనల్ టూర్” పేరుతో మంచి పనితీరు కనబరుస్తున్న సొసైటీలను సందర్శించి, వాటి నిర్వహణ విధానాలు, పనితీరును అధ్యయనం చేయాల్సి ఉంటుందని సభ్యులు చెబుతున్నారు. అయితే ఈ ఉద్దేశ్యాన్ని పక్కనపెట్టి, ఇటీవల కొందరు డైరెక్టర్లు ఆ కార్యక్రమాన్ని విహారయాత్రలు, వినోదాలకు వేదికగా మార్చుకున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.

అధ్యయనం కోసమా.. షికారుకా?

ఎడ్యుకేషనల్ టూర్ ఉద్దేశ్యం ఇతర సొసైటీల పనితీరును ప్రత్యక్షంగా పరిశీలించి, అక్కడి విధానాల్లోని మంచి అంశాలను తమ సొసైటీలో అమలు చేయడం. కానీ సొసైటీ నిధులతో నిర్వహించే పర్యటనలు ఆ లక్ష్యానికి అనుగుణంగా సాగుతున్నాయా? అనే సందేహాలు సభ్యుల్లో వ్యక్తమవుతున్నాయి. సొసైటీ సొమ్మును తమకు నచ్చిన ప్రాంతాలకు వెళ్లి పర్యటనల పేరుతో ఖర్చు చేయడం ద్వారా సభ్యులకు దక్కుతున్న ప్రయోజనం ఏమిటి అని వారు ప్రశ్నిస్తున్నారు.

అధికారులు లేకుండా డైరెక్టర్లు ఎందుకు?

మరో అంశం కూడా సభ్యుల్లో అనుమానాలకు తావిస్తోంది. సొసైటీ సభ్యులు, సంబంధిత అధికారులు పాల్గొనాల్సిన ఎడ్యుకేషనల్ టూర్‌లో అధికారులు వెళ్లకుండా కేవలం డైరెక్టర్లు మాత్రమే ఎందుకు వెళ్లాల్సి వచ్చిందని సభ్యులు ప్రశ్నిస్తున్నారు. పర్యటన ఉద్దేశ్యం నిజంగా ఇతర సొసైటీల పనితీరును అధ్యయనం చేయడమే అయితే, సంబంధిత అధికారులు కూడా పాల్గొంటేనే ఆ పరిశీలనకు ప్రామాణికత ఉంటుందని వారు అంటున్నారు.

ఖర్చులపై పారదర్శకత ఏది?

సొసైటీ నిధులతో చేపట్టిన ప్రతి కార్యక్రమానికి స్పష్టమైన ఉద్దేశ్యం, అనుమతులు, ఖర్చుల వివరాలు ఉండాలని సభ్యులు కోరుతున్నారు. ఎడ్యుకేషనల్ టూర్ పేరుతో ఎంత మొత్తం ఖర్చు చేశారు? ఎవరు పాల్గొన్నారు? ఏ సొసైటీలను సందర్శించారు? అక్కడ ఏ విధానాలను అధ్యయనం చేశారు? వాటి ద్వారా సొసైటీకి ఏం ప్రయోజనం చేకూరింది? అనే వివరాలను సభ్యుల ముందుంచాలని డిమాండ్ చేస్తున్నారు. సొసైటీ నిధులు సభ్యుల ప్రయోజనాల కోసం వినియోగించాలే తప్ప, వ్యక్తిగత వినోదానికి ఉపయోగించకూడదని సభ్యులు స్పష్టం చేస్తున్నారు. ఎడ్యుకేషనల్ టూర్ నిజంగా విద్యా ప్రయోజనం కోసం జరిగిందా? లేక ఆ పేరుతో విహారయాత్రకు మారిందా? అన్నదానిపై సంబంధిత అధికారులు స్పష్టత ఇవ్వాలని కోరుతున్నారు. అధ్యయనం పేరుతో ఖర్చు.. ఫలితం మాత్రం ఎక్కడ? --- ఇదే ఇప్పుడు సొసైటీ సభ్యుల ప్రధాన ప్రశ్నగా మారింది.

అసెంబ్లీ వద్ద ఆందోళన



● బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు,

ఎమ్మెల్సీలపై కేసులు

టీమీడియా ,సెప్టెంబర్ 8 , హైదరాబాద్ బ్యూరో :

పోలీసులను ఉద్దేశించి చేసిన వ్యాఖ్యలపై బీఆర్ఎస్ నేతలపై కేసు నమోదైంది. శాసనసభ సమావేశం సందర్భంగా అసెంబ్లీ వద్ద బీఆర్ఎస్ నేతలు చేసిన వ్యాఖ్యలపై సైదాబాద్ పోలీసులు కేసు నమోదు చేశారు. కేటీఆర్, హరీశ్‌రావు సహా 14 మంది బీఆర్ఎస్ నేతలపై కేసు నమోదైంది. పోలీసులపై దాడి, విధులకు ఆటంకం, బెదిరింపులు, అభ్యంతరకర వ్యాఖ్యలపై బీఎన్ఎస్ 121(1), 132, 74, 79, 351, 352, 353, 3(5) సెక్షన్ల కింద కేసు రిజిస్టర్ అయ్యింది. మహిళా పోలీసుల పట్ల అభ్యంతరకర వ్యాఖ్యలు చేశారన్న ఆరోపణలు ఉన్నాయి.

మాజీ మంత్రి కేటీఆర్ పోలీసు సిబ్బంది కాలర్ పట్టుకుని లాగడం, తోసివేయడం, దాడి చేశారని ఫిర్యాదు చేశారు. కేసులు నమోదైన వారిలో కేటీఆర్, హరీశ్‌రావు, జగదీశ్‌రెడ్డి, సుధీర్‌రెడ్డి, గంగుల కమలాకర్, పాడి కౌశిక్‌రెడ్డి, శంభీపూర్ రాజు, సంజయ్, విజయుడు, సబితా ఇంద్రారెడ్డి, సునీతా లక్ష్మారెడ్డి, కోవా లక్ష్మిలు ఉన్నారు. ఇప్పటికే ఎమ్మెల్సీలు తాతా మధు, నవీన్ కుమార్ రెడ్డిపై ఎస్సీ, ఎస్టీ వేధింపుల కేసు నమోదైంది. స్పీకర్ గడ్డం ప్రసాద్‌పై కులపరంగా అవమానకర వ్యాఖ్యలు చేసిన కారణంగా తాతా మధును పోలీసులు అరెస్టు చేశారు.

బీజేపీకి చెందిన 291 మందిపై కేసు

సోమవారం అసెంబ్లీ ముట్టడికి వచ్చిన బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రాంచందర్‌రావు సహా ఐదుగురు బీజేపీ నేతలపైనా కేసులు నమోదు చేశారు. బీజేపీకి చెందిన 291 మంది కార్యకర్తలు, ఆఫీసుకు చెందిన నలుగురిపై కేసులు నమోదయ్యాయి. మరోవైపు అసెంబ్లీ విధుల్లో ఉన్న పోలీసుల వాహనంపై దాడికి పాల్పడిన పలువురు బీజేపీ నాయకులపై సైఫాబాద్ పీఎస్?లో కేసు నమోదైంది. హోంగార్డు పథలవాత్ వెంకటయ్య ఇచ్చిన ఫిర్యాదుపై పోలీసులు కేసు నమోదు చేశారు. అసెంబ్లీ ఎదురుగా ఉన్న హకా భవన్ వద్ద విధి నిర్వహణలో ఉన్న సమయంలో అక్కడికి చేరుకున్న కొంతమంది బీజేపీ నాయకులు పోలీస్ ఇన్నోవా కారుపైకి ఎక్కి దాడికి పాల్పడ్డారని హోంగార్డు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసి, సీసీటీవీ కెమెరాల ఆధారంగా పోలీస్ వాహనాన్ని ధ్వంసం చేసిన వారిని సైఫాబాద్? పోలీసులు గుర్తిస్తున్నారు.

నీటి ఎద్దడి తలెత్తకుండా చర్యలు



● కలెక్టర్ దివాకర టీఎస్

టీమీడియా ,సెప్టెంబర్ 8 ,ఖమ్మం రూరల్ :

వర్షాభావ పరిస్థితులు నెలకొన్న దృష్ట్యా తాగునీటి ఇబ్బందులు రాకుండా తగిన చర్యలు చేపట్టాలని ఖమ్మం జిల్లా కలెక్టర్ దివాకర్ టీఎస్ సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని వార్డు నెంబర్ ఒకటి పరిధిలోని ఎన్ఎస్పీ కాల్వ లింక్ కెనాల్ పునరుద్ధరణ పనులను కలెక్టర్ పర్యవేక్షించారు. సాగర్ కాల్వ నుండి ఏదులాపురం చెరువుకు నీటి సరఫరా జరిగే కాల్వ, తూము పునరుద్ధరణ పనులపై మున్సిపల్ కమిషనర్ ఆళ్ల శ్రీనివాస్ రెడ్డి, సంబంధిత అధికారుల నుండి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుత కాల్వ పరిస్థితి, సాగర్ కాల్వ నుండి చెరువు వరకు ఉన్న దూరం, నీరు సాఫీగా ప్రవహించేందుకు అనువైన పరిస్థితులు తదితర అంశాలపై ఆయన ఆరా తీశారు. సాధ్యమైనంత త్వరితగతిన కాల్వ, తూము పునరుద్ధరణ పనులను పూర్తి చేయాలని ఆదేశించారు.అదేవిధంగా ఏదులాపురం మున్సిపాలిటీ, ఖమ్మం రూరల్ మండలం పరిధిలో జరుగుతున్న సర్ ప్రక్రియపై కలెక్టర్ ఆరా తీశారు. నోటీసులు అందుకున్న ఓటర్లు ఏ ఒక్కరు మిస్ కాకుండా. ప్రతి ఒక్కరిని హియరింగ్ కు హాజరయ్యే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. సంబంధిత ధ్రువీకరణ పత్రాలను అందించేందుకు సైతం చర్యలు చేపట్టాలన్నారు. మున్నేరు, ఇతర చెరువులలో నీటి నిల్వలు తక్కువగా ఉన్నందున తక్కువ ఎత్తులో గల గణేష్ విగ్రహాలను మండపాలపై ఏర్పాటు చేసుకునే విధంగా ఉత్సవ కమిటీ నిర్వాహకులకు సూచించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఈఎంసీ చైర్ పర్సన్ పోకబత్తిని అనిత, వైస్ చైర్మన్ తమ్మినేని నవీన్, తాసీల్దార్ వినయేందర్ రెడ్డి, ఇరిగేషన్ ఏఈ విక్రమ్, పలువురు మున్సిపల్ అధికారులు, వార్డు కౌన్సిలర్లు పాల్గొన్నారు.

తాతా మధు, నవీన్‌కుమార్‌రెడ్డి సస్పెండ్

(మొదటి పేజీ తరువాయి)

మండలి చైర్మన్ చర్యలు తీసుకోవాలని శాసనసభ తీర్మానం చేసింది. రాజ్యాంగపరమైన అత్యున్నత పదవిలో ఉండి కూడా అవమానం ఎదుర్కోవాల్సి రావటం బాధాకరమని దామోదర రాజనర్సింహ వ్యాఖ్యానించారు. ఇద్దరు మండలి సభ్యులపైనా క్రమశిక్షణా చర్యలకు సిఫార్సు చేస్తూ తీర్మానించారు.

మోదీ వేదిక వద్ద తుపాకీ కలకలం

(మొదటి పేజీ తరువాయి)

తనిఖీ చేసి నకిలీవని గుర్తించారు. అనంతరం వారిద్దరిని ముంబయి పోలీసులకు అప్పగించారు. అనుమానితుడిని రోహన్ పరేఖ్‌గా పోలీసులు గుర్తించారు.

మోదీ ఈవెంట్?కు సంబంధం లేదు’

ఇదిలా ఉండగా, ముంబయిలో బీకేసీలో ఉన్న ఒక షాపింగ్ మాల్‌లోకి తుపాకీతో ప్రవేశించడానికి ప్రయత్నించిన ముగ్గురు వ్యక్తులను అరెస్టు చేసినట్లు పోలీసులు మంగళవారం తెలిపారు. అయితే, ఆ ఘటన సోమవారమే బీకేసీలోని ‘జియో వరల్డ్ ప్లాజా’లో జరిగిందని, దీనికి ప్రధాని కార్యక్రమంతో ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేశారు.

1000 డప్పులతో కేసీఆర్ ఫాంహౌస్ ముట్టడి



● ఎర్రవల్లిలో తీవ్ర ఉద్రిక్తత

టీమీడియా ,సెప్టెంబర్ 8 , ఎర్రవల్లి :

కేసీఆర్ ఫాంహౌస్ ముట్టడికి కాంగ్రెస్ కార్యకర్తలు, దళిత సంఘాలు తరలి వెళ్లిన నేపథ్యంలో తీవ్ర పరిసరాల్లో తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. వారిని మార్గ మధ్యలోనే పోలీసులు అడ్డుకుంటున్నారు. కేసీఆర్ ఫామ్ హౌస్ వద్ద డప్పుల మోతకు కాంగ్రెస్ పిలుపునివ్వగా ప్రభుత్వమే పోలీసుల సాయంతో కాంగ్రెస్ నేతలను ప్రోత్సహిస్తోందని బీఆర్?ఎస్ ఆరోపిస్తోంది. ఫామ్ హౌస్ వద్దకు వెళ్తున్న కాంగ్రెస్ శ్రేణులను పోలీసులు అడ్డుకున్నారు.దళితులను అవమానించారని ఆరోపిస్తూ బీఆర్?ఎస్?పై కాంగ్రెస్ పార్టీ నిరసన చేపట్టింది. దీని కోసం దళిత సంఘాల నేతలు భారీగా బయలుదేరారు. గజ్వేల్ నియోజకవర్గవ్యాప్తంగా మాత్రమే కాకుండా వివిధ ప్రాంతాల నుంచి కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివచ్చారు. వెయ్యి మంది డప్పు కళాకారులతో సిద్ధిపేట జిల్లా ఎర్రవెల్లిలోని కేసీఆర్ ఫామ్ హౌస్ ముందు నిరసనకు బయలుదేరగా పోలీసులు అడ్డుకున్నారు.డప్పుల మోతతో దళిత నేతల నిరసన : వరద రాజాపూర్ మీదుగా కేసీఆర్ ఫాంహౌస్ సమీపానికి చేరుకున్న కాంగ్రెస్ శ్రేణులను పోలీసులు నిలువరించారు. దీంతో పోలీసులు కాంగ్రెస్ శ్రేణులకు మధ్య తోపులాట జరిగింది. కేసీఆర్ ఫాంహౌస్‌కు అరకిలోమీటర్ దూరంలో డప్పుల మోతతో నిరసన తెలిపారు. బారికేడ్లను తోసుకుని కేసీఆర్ ఫాంహౌస్ వైపు దూసుకెళ్లేందుకు నిరసనకారులు యత్నించారు. నిరసనకారులను వెనక్కి తీసుకువచ్చిన పోలీసులు అదుపు చేసే క్రమంలో పలువురు పోలీసులకు స్వల్ప గాయాలయ్యాయి.రెండున్నర గంటలపాటు కేసీఆర్ ఫాంహౌస్ సమీపంలో తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. ఉద్రిక్తత నేపథ్యంలో గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డితో పాటు పలువురు నాయకులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వరదరాజాపూర్ మీదుగా ఫాంహౌస్ సమీపానికి చేరుకున్న కాంగ్రెస్ శ్రేణులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ నేపథ్యంలో అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులు అప్రమత్తమయ్యారు. ఫాంహౌస్? వద్ద భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.కేటీఆర్?, హరీశ్ రావు అరెస్టు : ఈ విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు అసెంబ్లీ నుంచి ఎర్రవెల్లి ఫామ్‌హౌస్‌కు బయలుదేరారు. అక్కడ ఉద్రిక్తతల నేపథ్యంలో కేటీఆర్, హరీశ్‌రావు సహా ఎమ్మెల్యేలు వెళ్లారు. ఎర్రవల్లి వెళ్తున్న బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు హకీంపేట వద్ద పోలీసులు అరెస్టు చేశారు. హకీంపేట వద్ద పోలీసులతో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు వాగ్వాదానికి దిగారు. కేటీఆర్‌ను బోయిన్‌పల్లి పీఎస్‌కు, హరీశ్‌రావును జవహర్‌నగర్ పీఎస్‌కు తరలించారు. కేసీఆర్?పై దాడి చేయడానికి కాంగ్రెస్ కార్యకర్తలు ప్రయత్నిస్తుంటే పోలీసులే సహకరిస్తున్నారని కేటీఆర్ ఆరోపించారు. అంతకు ముందు వారిని పోలీసులు అడ్డుకోవడంతో హరీశ్ రావు, కేటీఆర్ పాదయాత్ర చేసుకుంటూ ఎర్రవల్లికి వెళ్తామని కారు దిగారు. కొంత దూరం నడిచిన అనంతరం మల్కాజిగిరి సీపీ ఆధ్వర్యంలో కేటీఆర్?ను అరెస్టు చేశారు. ఎర్రవల్లి ఫాంహౌస్? వద్ద సిద్దిపేట సీపీ రష్మీ పెరుమాళ్ స్వయంగా వచ్చి భద్రత బలగాల ఏర్పాటును పరిశీలించారు.అసెంబ్లీలో స్పీకర్?పై చేసిన వ్యాఖ్యల పట్ల రగడ : స్పీకర్?పై బీఆర్?ఎస్ ఎమ్మెల్సీ తాతా మధు చేసిన వ్యాఖ్యల పట్ల శాసనసభ, మండలిలో ఉద్రిక్త వాతావరణంలో చర్చలు జరిగాయి. బీఆర్?ఎస్?ను దళితుల వ్యతిరేక పార్టీ అని మంత్రులు, శాసనసభ సభ్యులు సంభోదించారు. గతంలో కేసీఆర్? సీఎంగా ఉన్నప్పుడు దళితుల పట్ల అహంకారపూరితంగా వ్యవహరించారని విమర్శించారు. తీన్మార్ మల్లన్న మాట్లాడుతూ డిప్యూటీ సీఎంగా ఉన్న తాటికొండ రాజయ్యను కారణం చెప్పకుండా మంత్రి వర్గం నుంచి తొలగించారని గుర్తుచేశారు. కాంగ్రెస్, బీజేపీ, ఎంఐఎం, సీపీఐ పార్టీలు తాతా మధుపై చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి సూచించాయి.

ఆశ వర్కర్ల అక్రమ అరెస్టులు



⏭తహసిల్దార్ కార్యాలయం

ఎదుట ధర్నా

టీ మీడియా సె,ప్టెంబర్ 8, దమ్మపేట:

మంగళవారం ఆశ వర్కర్ల అక్రమ అరెస్టులను నిరసిస్తూ స్థానిక తహసిల్దార్ కార్యాలయం ఎదుట సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు పిట్టల అర్జున్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి పలు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని తహసిల్దార్ కు అందజేశారు. ఈ సందర్భంగా పిట్టల అర్జున్ మాట్లాడుతూ ఆశా వర్కర్ల న్యాయమైన సమస్యలు నెరవేర్చాలని హైదరాబాద్ ధర్నాకు వెళ్తున్న ఆశా వర్కర్లను అక్రమంగా అరెస్టు చేయడం దుర్మార్గం అన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం 1000 రోజుల పాలనలో సాధించింది అక్రమ అరెస్టులు చేయడమేనా అని ఆయన అన్నారు.ప్రపంచ పటాలు పరిశీలించండికాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా ఆశా వర్కర్లకు కనీస వేతనం రూ 18,000/- ఇస్తామని హామీ ఇచ్చిందని, ఇచ్చిన హామీ నెరవేర్చాలని అడగటం రేవంత్ రెడ్డి పాలనలో నేరమైందని అన్నారు. ఆశ వర్కర్ల ఆరు నెలల పిఆర్సి ఎరియర్స్ పెండింగ్ లో ఉన్న లెప్రసీ సర్వే, పల్స్ పోలియో, ఎలక్షన్ డ్యూటీ తదితర బిల్లులు వెంటనే విడుదల చేయాలని, ఏఎంసీ పిఎంసి టార్గెట్స్ ను రద్దు చేయాలని, 50 లక్షల ఇన్సూరెన్స్ రిటైర్మెంట్ బెనిఫిట్స్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ మురహరి రఘు, ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా కమిటీ సభ్యురాలు సునీత, రజిని, సంధ్, నాగమణి, వరదరాని, సుజాత, రాధ, బాబురావు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ తాతా మధును బర్తరఫ్ చేయాలి



⏭మండల అధ్యక్షులు వాసం శ్రీకాంత్

టీ మీడియా ,సెప్టెంబర్ 8, ఆళ్లపల్లి:

పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు, జిల్లా అధ్యక్షురాలు తోట దేవి ప్రసన్నల పిలుపు మేరకు ఈరోజు ఆళ్లపల్లి మండల పరిధిలోని మర్కోడు గ్రామంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వాసం శ్రీకాంత్ అధ్యక్షతన భారీ నిరసన కార్యక్రమంనిర్వహించారు. రాజ్యాంగబద్దమైన శాసనసభ స్పీకర్ పదవిలో ఉన్న గౌరవనీయులు గడ్డం ప్రసాద్ కుమార్ పై, అలాగే ప్రజాదరణ పొందిన మహిళా నాయకురాలు, రాష్ట్ర మంత్రి సీతక్కపై బిఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధు చేసిన అనుచిత, వ్యక్తిగత వ్యాఖ్యలను కాంగ్రెస్ పార్టీ శ్రేణులు తీవ్రంగా ఖండించాయి.?. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రమాదేవి వార్డ్ మెంబర్ కేక్కర్ల సునీత గ్రామ అధ్యక్షుడు కోనేటి వీరభద్ర చారి యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వాసం శ్రీనాథ్ జనగం సాయి భరత్ రాము శేఖర్ రవి రామయ్య రవికుమార్ ప్రశాంత్ సంపత్ నవీన్ సాయి ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఇందు కుమార్ లాలు దొడ్డి సాయి అశోక్ సంతోష్ పాల్గొన్నారు

ఫామ్‌హౌస్‌కు వెళ్తుండగా కేటీఆర్ అరెస్ట్

⏭ప్రజాస్వామ్యం

పరిహాసమవుతోందంటూ ఆగ్రహం

టీమీడియా ,సెప్టెంబర్ 8 , హైదరాబాద్ బ్యూరో :

కేసీఆర్ ఫామ్‌హౌస్ వద్ద డప్పుల మోతకు కాంగ్రెస్? పిలుపునివ్వడంతో సిద్దిపేట జిల్లా ఎర్రవల్లిలో ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. భారీగా కాంగ్రెస్? శ్రేణులు తరలిరావడంతో ఆ ప్రాంతంలో భారీగా పోలీసులు మోహరించారు. ఫామ్?హౌస్?కు అరకిలోమీటర్ రోప్? పార్టీ, బారికేడ్లు పెట్టి ఆందోళనకారులను పోలీస్? బలగాలు అడ్డుకున్నాయి.

కేసీఆర్ ఫాంహౌస్ వద్ద కాంగ్రెస్? శ్రేణుల ఆందోళన సహా ఇతర పరిణామాల నేపథ్యంలో అప్రమత్తమైన కేటీఆర్?, హరీశ్?రావు సహా ఇతర బీఆర్?ఎస్? ఎమ్మెల్యేలు అసెంబ్లీ నుంచి బయలుదేరారు. పరిస్థితి అదుపు తప్పుతుందని గ్రహించిన పోలీసులు, హకీంపేట వద్దనే కేటీఆర్?, హరీశ్? సహా ఇతర శాసన సభ్యులను అడ్డుకున్నారు. దీంతో వారంతా పోలీసులతో వాగ్వాదానికి దిగారు. కాసేపు అక్కడ ఉద్రిక్త వాతావరణం నెలకొంది. దీంతో వారిని అరెస్ట్? చేసిన పోలీసులు, కేటీఆర్?ను బోయిన్?పల్లికి, హరీశ్?రావును జవహర్?నగర్? పోలీస్?స్టేషన్?లకు తరలించారు. దీనిపై ఆగ్రహం వ్యక్తం చేసిన కేటీఆర్?, రాష్ట్రంలో ప్రజాస్వామ్యం ఎన్ని రకాలుగా పరిహాసమవుతుందో ప్రజలు గమనిస్తున్నారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు.

12 పైసలు ఇవ్వలేదు

దళితులపై ప్రేమ ఉంటే గిరిజన డిక్లరేషన్ హామీలు అమలు చేయాలని కేటీఆర్? డిమాండ్? చేశారు. దళితబంధు రూ.12 లక్షలు ఇస్తామని చెప్పి 12 పైసలు ఇవ్వలేదని విమర్శించారు. ప్రభుత్వ కాంట్రాక్టుల్లో ఎస్సీ, ఎస్టీలకు 30 శాతం వాటా ఇస్తామన్న హామీ ఏమైందని ప్రశ్నించారు.

కేటీఆర్?ను బోయిన్?పల్లి పోలీస్?స్టేషన్?కు తరలించిన అనంతరం అక్కడ కాసేపు ఉద్రిక్తత నెలకొంది. పీఎస్‌లో కేటీఆర్ ఉండటంతో బీఆర్ఎస్ శ్రేణులు భారీగా తరలివచ్చాయి. అదే సమయంలో కాంగ్రెస్? కార్యకర్తలు రావడంతో ఇరు పార్టీల శ్రేణులు నినాదాలు చేశాయి. పోలీస్? స్టేషన్? ముందే రాళ్లు, కుర్చీలు విసిరేసుకున్నాయి. దాడిలో కాంగ్రెస్ కార్యకర్తలకు తీవ్ర గాయాలయ్యాయి. హస్తం పార్టీ కార్యకర్తకు చేయి విరిగినట్లు తెలుస్తోంది.

సబిత గొంతు పిసికితే రేవంత్ రెడ్డికి కనపడలేదా

ముఖ్యమంత్రి రేవంత్?రెడ్డి డైవర్షన్ పాలిటిక్స్? చేస్తున్నారని మాజీమంత్రి హరీశ్?రావు విమర్శించారు. సభలో సమస్యలు చర్చించకుండా రాజకీయాలు చేస్తున్నారని మండిపడ్డారు. సబితా ఇంద్రారెడ్డి గొంతు పిసికితే రేవంత్ రెడ్డికి కనపడలేదని, మహిళ ఎమ్మెల్యేలు ఫిర్యాదు ఇస్తే ఎఫ్ఐఆర్ నమోదు చేయలేదని ఆరోపించారు. రాష్ట్రంలో మహిళలు ఏమనుకుంటారోనన్న జ్ఞానం లేదా అని నిలదీశారు.

ఘాటు వ్యాఖ్యలు చేసిన హరీశ్?రావు రేవంత్ రెడ్డి కలియుగ దుశ్శాసనుడు అంటూ ఘాటు వ్యాఖ్యలు చేశారు. కౌరవులకు పట్టిన గతి కాంగ్రెస్?కు పడుతుందని హరీశ్? వ్యాఖ్యానించారు. బీజేపీ సభ్యులు ప్లకార్డులతో అసెంబ్లీలోకి వెళ్లారన్న హరీశ్?, దీన్నిబట్టే బడే భాయ్ చోటే భాయ్ బంధం అర్థం అవుతోందన్నారు. సీఎం చేతకాని తనం వల్ల క్రాప్? holiడే ఇచ్చే పరిస్థితి నెలకొందని ఆరోపించారు.



రూ.9.33 లక్షల గంజాయి పట్టివేత..



⏭ఇద్దరి రిమాండ్

టీ మీడియా సె,ప్టెంబర్ 8,బూర్గంపహాడ్:

ద్విచక్రవాహనంపై తరలిస్తున్న గంజాయి, ఇద్దరు నిందితులను బూర్గంపహాడ్ పోలీసులు పట్టుకున్నారు. దీనికి సంబంధించి మంగళవారం ఎస్ఐ మేడా ప్రసాద్ తెలిపిన వివరాల ప్రకారం... సోమవారం సాయంత్రం బూర్గంపహాడ్ వ్యవసాయ మార్కెట్ సమీపంలో ఎస్ఐ నాగభిక్షం వాహన తనిఖీలు చేపట్టారు. ఈ వాహన తనిఖీల్లో టీవీఎస్ వాహనంపై ఇద్దరు వ్యక్తులు అనుమానాస్పదంగా కనిపించడంతో వాహనాన్ని ఆపి తనిఖీ చేయగా వెంట తెచ్చుకున్న రెండు బ్యాగుల్లో 18.6 కిలోల గంజాయి ఉన్నట్లు గుర్తించారు. వారిని విచారించగా కర్ణాటక రాష్ట్రం తుమకూరు జిల్లాకు చెందిన నవీన్‌కుమార్, విజయ్‌కుమార్ బయల్దేరి ఒడిశా రాష్ట్రంలో గంజాయిని కొనుగోలు చేసి తిరిగి వస్తుండగా గంజాయిని పట్టుకోవడం జరిగిందని తెలిపారు. నిందితుల నుండి గంజాయి, రెండు సెల్‌ఫోన్లు, ఒక ద్విచక్రవాహనాన్ని స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసి ఇద్దరినీ రిమాండ్‌కు తరలించినట్లు ఎస్ఐ తెలిపారు. పట్టుబడిన గంజాయి విలువ రూ.9.33 లక్షలు ఉంటుందని పేర్కొన్నారు.


సీతారామ నీళ్లు సింగరేణిలో పారాలంటే పోరాటాలే శరణ్యం

⏭సీపీఐ(ఎం) మండల

కార్యదర్శి కే. నరేంద్ర

టీ మీడియా,సెప్టెంబర్08,సింగరేణి(కారేపల్లి):

సీతారామ ప్రాజెక్టు నీళ్లు సింగరేణి మండలంలో పారాలంటే ప్రజలు ఐక్యంగా పోరాటాలకు సిద్ధం కావాలని సీపీఐ(ఎం) సింగరేణి మండల కార్యదర్శి కే.నరేంద్ర పిలుపునిచ్చారు.సీపీఐ(ఎం) సీనియర్ నాయకుడు,తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు అమరజీవి కామ్రేడ్ బచ్చల నంద 15వ వర్ధంతిని మంగళవారం పాటిమీదగుంపులో ఘనంగా నిర్వహించారు.సీపీఎం శాఖ కార్యదర్శి సురభాక సర్వయ్య అధ్యక్షతన జరిగిన సభలో నరేంద్ర మాట్లాడారు.పాలకులు సాగునీటి ప్రాజెక్టులపై గొప్పలు చెప్పుకోవడమే తప్ప ఆచరణలో రైతులకు సాగునీరు అందించడంలో విఫలమవుతున్నారని విమర్శించారు. వ్యవసాయమే ప్రధాన జీవనాధారంగా ఉన్న గిరిజన,గిరిజనేతర పోడు రైతులు వర్షాధార వ్యవసాయంపైనే ఆధారపడుతున్నారని,వారికి శాశ్వత సాగునీటి వనరులు లేక తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని పేర్కొన్నారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వం,ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం సింగరేణి మండలం పట్ల నిర్లక్ష్య వైఖరినే అవలంబిస్తున్నాయని ఆరోపించారు.సీతారామ ప్రాజెక్టు కాలువల కోసం మండలంలోని మధ్యతరగతి,పేద రైతుల భూములను తీసుకుంటున్నప్పటికీ 2013 భూసేకరణ చట్టం ప్రకారం న్యాయం చేయడం లేదన్నారు. జూలూరుపాడు గుట్టను దాటించకుండా నిర్మిస్తున్న కాలువలకు చుక్కనీరు కూడా వచ్చే పరిస్థితి లేదని ఆయన విమర్శించారు.ప్రజలు ఎదుర్కొంటున్న విద్య,వైద్యం,భూ సంబంధిత సమస్యలపై కామ్రేడ్ బచ్చల నంద అనేక ఉద్యమాలకు రూపకల్పన చేసి ముందుండి పోరాడారని గుర్తుచేశారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రజలను చైతన్యపరిచి,ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఉద్యమించడమే బచ్చల నందకు ఇచ్చే నిజమైన నివాళి అని నరేంద్ర పేర్కొన్నారు.అంతకుముందు నంద స్థూపం వద్ద సీపీఐ(ఎం) జెండాను బచ్చల బుజ్జమ్మ ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కమిటీ సభ్యులు సురభాక దనమ్మ,బచ్చల వెంకటేశ్వర్లు,బచ్చల వంశీకృష్ణ,బానోతు లాలు,అంగడి వెంకన్న, బచ్చల బాబు తదితరులు పాల్గొన్నారు.



సెప్టెంబర్‌లోనూ వర్షాల లోటే

(మొదటి పేజీ తరువాయి)

కురిసే అవకాశం ఉందని ఐఎండీ అంచనా వేసింది. రాయలసీమలో కూడా సెప్టెంబర్ 8 నుంచి 12 వరకు అక్కడక్కడా వర్షాలు పడే అవకాశం ఉంది. కోస్తాంధ్రలో సెప్టెంబర్ 8 నుంచి 14 వరకు చెదురుమదురు నుంచి కొన్ని ప్రాంతాల్లో వర్షాలు కురిసే అవకాశం ఉంది.

కేరళలోనూ లోటు

కేరళలో జూన్ నుంచి సెప్టెంబర్ 7 వరకు 24 శాతం వర్షపాతం లోటు నమోదైంది. రాబోయే రోజుల్లో మాత్రం కేరళ, మాహే ప్రాంతాల్లో కొన్ని దశల్లో వర్షాలు కురిసే అవకాశం ఉంది. సెప్టెంబర్ 8, 9 తేదీలతో పాటు 13, 14 తేదీల్లోనూ వర్షాలు నమోదయ్యే అవకాశం ఉందని ఐఎండీ తెలిపింది. అయితే కేరళలో కొన్ని ప్రాంతాల్లో వేడి, ఉక్కపోత పరిస్థితులు కూడా కొనసాగుతున్నాయి. అందువల్ల రాష్ట్రంలో వాతావరణం ప్రాంతాల వారీగా మారే అవకాశం ఉంది.

కర్ణాటకలోనూ మారనున్న వాతావరణం

ఉత్తర కర్ణాటకలో సెప్టెంబర్ 8 నుంచి 14 వరకు అక్కడక్కడా వర్షాలు పడే అవకాశం ఉంది. దక్షిణ కర్ణాటకలో సెప్టెంబర్ 10, 11 తేదీల్లో గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో గాలులు, గరిష్ఠంగా 50 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం ఉంది. సెప్టెంబర్ 12 నుంచి 14 మధ్య దక్షిణ కర్ణాటకలోనూ వర్షాల విస్తృతి పెరగొచ్చని ఐఎండీ తెలిపింది. ప్రస్తుతం దేశంలోని వాతావరణ పరిస్థితులు ఒకే విధంగా లేవు. ఉత్తర, తూర్పు, ఈశాన్య ప్రాంతాల్లో కొన్ని చోట్ల భారీ వర్షాలకు అవకాశం ఉండగా, దక్షిణ ద్వీపకల్పంలో మాత్రం వర్షాలు ప్రాంతాల వారీగా మారుతున్నాయి. అందుకే వర్షపాతం లోటు ఉన్న రాష్ట్రాల్లో ఒక్కసారిగా భారీ వర్షాలు కురిసినా మొత్తం లోటు వెంటనే పూడిపోదు. ఆంధ్రప్రదేశ్‌లో ఉన్న 45 శాతం లోటు ఇందుకు ఉదాహరణ. తెలంగాణలో రాబోయే రోజుల్లో వర్షాల విస్తృతి పెరిగే అవకాశం ఉన్నా, రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల్లో ఒకే స్థాయిలో వర్షాలు పడతాయని చెప్పలేం.

ఆ రాష్ట్రాల్లో భారీ వర్షాలు

అరుణాచల్‌ప్రదేశ్, అసోం, మేఘాలయ, బిహార్, తూర్పు మధ్యప్రదేశ్, తూర్పు ఉత్తరప్రదేశ్, నాగాలాండ్, మణిపుర్, మిజోరం, త్రిపుర, ఒడిశా, బంగాల్, సిక్కింలోని కొన్ని ప్రాంతాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని ఐఎండీ తెలిపింది. అండమాన్ నికోబార్, బిహార్, ఒడిశా, సబ్-హిమాలయన్ బంగాల్, సిక్కిం సహా కొన్ని ప్రాంతాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు, బలమైన ఈదురుగాలులు వీచే అవకాశం ఉంది.

దక్షిణాదికి కీలకం ఈ అల్పపీడనమే

ప్రస్తుతం దక్షిణాది వాతావరణంలో అత్యంత ఆసక్తికరమైన పరిణామం సెప్టెంబర్ 11 ప్రాంతంలో బంగాళాఖాతంలో ఏర్పడే అవకాశం ఉన్న అల్పపీడనం. ఇది ఏ దిశగా కదులుతుంది? ఎంత బలపడుతుంది? దాని ప్రభావం ఏపీ, ఒడిశా, తెలంగాణ సహా దక్షిణాది రాష్ట్రాలపై ఎంతవరకు ఉంటుంది? అన్నది రానున్న రోజుల్లో స్పష్టమవుతుంది. అందువల్ల దక్షిణాది ప్రజలు కేవలం భారీ వర్షాల హెచ్చరికలనే కాకుండా, స్థానిక వాతావరణ శాఖ విడుదల చేసే రోజువారీ సూచనలను కూడా గమనించాలని అధికారులు సూచిస్తున్నారు.

'అన్నది నా తల్లిని

(మొదటి పేజీ తరువాయి)

సంబంధించిన చర్యలు తీసుకుంటామని హరీశ్? రావుకు సమాధానం ఇచ్చారు. మహిళా సభ్యులంటే సభతో పాటు నాకు కూడా గౌరవం. మీరు చెబితే నేను వినట్లేదా. ఎందుకంత ఆవేశం. మీకు కాదు ఆవేశం నాకు ఉండాలి. నీ తల్లిని అనలేదు, నా తల్లిని అన్నారు. నా మాటలు వినట్లేదు. మీకెలా ఆవేశం ఉంటుంది? సబితా ఇంద్రారెడ్డి, సునీత, కోవా లక్ష్మి పట్ల నాకు గౌరవం ఉంది. నాకున్న 8 మంది అక్కాచెల్లెళ్లలో వారు కూడా నా సోదరీమణులే. మహిళా సభ్యులపై దురుసు ప్రవర్తనపై నివేదిక రాగానే చర్యలు తీసుకుంటాం. - హరీశ్?రావును ఉద్దేశించి స్పీకర్‌వ్యాఖ్యలు

స్పీకర్‌ను బెదిరించే ధోరణి

స్పీకర్‌ను బెదిరించే విధంగా బీఆర్ఎస్ సభ్యుల తీరు ఉందని మంత్రి శ్రీధర్‌బాబు మండిపడ్డారు. స్పీకర్ స్థానంలో ఉన్న వ్యక్తిపై ఇలా మాట్లాడటం ఎప్పుడూ చూడలేదన్నారు.

స్పీకర్‌పై చేసిన వ్యాఖ్యలను పక్కన పెట్టాలంటున్న బీఆర్?ఎస్? నేతలు, స్పీకర్ పట్ల బెదిరింపు ధోరణితో సభ నడవదని గుర్తించాలని హితవు పలికారు.

కాంగ్రెస్ రాస్తారోకో



టీ మీడియా, సెప్టెంబర్ 8, కూసుమంచి: తెలంగాణ శాసనసభ స్పీకర్ పై బి ఆర్ ఎస్ పార్టీకి చెందిన ఎమ్మెల్సీ తాత మధుసూదన్ అనుచిత వ్యాఖ్యలు చేశారని ఆరోపిస్తూ, అందుకు నిరసనగా మంగళవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మండల కేంద్రం కూసుమంచి లో రాస్తారోకో నిర్వహించారు. మండల వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మంత్రి పొంగులేటి శీనన్న అభిమానులు, మాజీ, తాజా ప్రజా ప్రతినిధులు, ఆయా గ్రామాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, బాధ్యులు తొలుత స్థానిక రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి క్యాంపు కార్యాలయంకు భారీ సంఖ్యలో చేరుకున్నారు. అక్కడి నుండి క్యాంపు కార్యాలయ ఇన్చార్జి భీశీరెడ్డి శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో బైక్ ర్యాలీగా బయలుదేరి స్థానిక రాజీవ్ చౌక్ సెంటర్ కు బయలుదేరి సెంటర్ కు చేరుకున్నారు. రోడ్డుపై బైఠాయించి పెద్ద పెట్టున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా క్యాంప్ కార్యాలయం ఇన్చార్జి భీమ్ రెడ్డి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ రాజ్యాంగబద్ధమైన పదవిలో కొనసాగుతున్న దళితనేతపై అనుచిత వ్యాఖ్యలు చేయడం సమర్థనీయం కాదని హితు పలికారు. కూసుమంచి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బజ్జురి వెంకటరెడ్డి మాట్లాడుతూ అత్యున్నత స్థానం శాసనసభ స్పీకర్, దళిత నేతపై అవమానకర వ్యాఖ్యలు చేయడం రాజ్యాంగాన్ని అవమానించడమేనని పేర్కొన్నారు. అంబేద్కర్ విగ్రహానికి దళిత నాయకులు పాలాభిషేకం చేశారు. అనంతరం బస్టాండ్ సెంటర్లో దిష్టిబొమ్మ ను దహనం చేశారు ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మహమ్మద్ హఫీజుద్దీన్, మంకెన వాసు, జొన్నల గడ్డ రవికుమార్, జూకూరి గోపాల్ రావు, బొల్లంపల్లి సుధాకర్ రెడ్డి, మాదాసు ఉపేందర్ రావ్, భారీ వీరభద్రం, చాట్ల పరశురాం, కొండ మహిపాల్, పాలేరువట్టి శ్రీనివాస్ రెడ్డి, అజ్మీర్ హీరామాన్ అజ్మీర జాను, సత్యం, మహమ్మద్ జహంగీర్ షరీఫ్, సర్పంచులు బోడా వీరు నాయక్, సర్పంచులు కొండా కృష్ణవేణి --మహిపాల్, హలవత్తు వీరయ్య, బానోతు నాగేశ్వరరావు, గంగా స్రవంత్రి-- రవి, మల్లెల స్వాతి-- ఉపేందర్ ,వడిత్య వెంకటేష్ నాయక్, బాదావత్ నరేష్, గురుమూర్తి, నూకల శోభన్ బాబు, నేలకొండపల్లి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కొండపర్తి సురేష్ , నాయకులు కంచర్ల జీవన్ రెడ్డి, హమ్మద్ అలీ, ఎన్ ఎస్ యు ఐ నాయకులు వెంకట్ నాయక్ , వివిధ గ్రామ శాఖ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, యువజన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నల్ల బ్యాడ్జీలతో అంబేద్కర్ కు వినతిపత్రం



టీ మీడియా, సెప్టెంబర్ 8 ,ఆత్మకూరు: బిఆర్ఎస్ మాజీ మంత్రివర్యులు ప్రస్తుత ఎమ్మెల్యేలు తెలంగాణ భవన్ ముందు ఈ కాంగ్రెస్ ప్రభుత్వం 420 హామీలు నెరవేర్చకుండా తెలంగాణ ప్రజలను మోసం చేస్తున్న ఈ కాంగ్రెస్ ప్రభుత్వానికి బుద్ధి చెబుతూ అసెంబ్లీ ముందు నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలుపుతూ ఉంటే పోలీసులతో ఎమ్మెల్యేలను దాడి చేసిన ఈ కాంగ్రెస్ ప్రభుత్వానికి నిరసనలు తెలుపుతూ మక్తల్ మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి ఆదేశానుసారం ఆత్మకూరు మండలంలోని స్థానిక అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా టిఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ అక్రమ కేసులు పెట్టి బిఆర్ఎస్ ఎమ్మెల్యేలను, మహిళ ఎమ్మెల్యేలపై చేయి వేస్తూ నిరంకుశ పాలన చేస్తున్న ఈ కాంగ్రెస్ ప్రభుత్వానికి రాబోయే రోజుల్లో కచ్చితంగా బుద్ధి చెబుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు మండల టిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆధార్ లేదని చికిత్స చేయని డాక్టర్లు



⏭ఆసుపత్రి గేటు వద్దే వృద్ధురాలి మృతి

టీమీడియా ,సెప్టెంబర్ 8 , ఢిల్లీ బ్యూరో : ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బంది నిర్లక్ష్యం కారణంగా ఓ వృద్ధురాలు ప్రాణాలు కోల్పోయిన ఘటన స్థానికంగా కలకలం రేపింది. తీవ్రమైన ఛాతి నొప్పితో ఆసుపత్రికి వచ్చిన 60 ఏళ్ల మహిళను ఆధార్ కార్డు లేదన్న కారణంతో చేర్చుకోలేదని ఆమె కుటుంబ సభ్యులు ఆరోపించారు. రోగి పరిస్థితి విషమంగా ఉందని, ముందుగా చికిత్స ప్రారంభిస్తే, తాను ఇంటికి వెళ్లి ఆధార్ కార్డు తీసుకొస్తానని బాధితురాలి సోదరి వేడుకున్నా సిబ్బంది అంగీకరించలేదు. చివరకు ఆధార్ కార్డు కోసం ఆసుపత్రి నుంచి బయటకు వచ్చిన వృద్ధురాలు, గేటు వద్దే కుప్పకూలి మృతి చెందింది. అయితే ఈ ఘటనపై ఆసుపత్రి సిబ్బంది స్పందన మరోలా ఉంది. ఈ దారుణమైన ఘటన బంగాల్‌లోని ఉత్తర 24 పరగణాల జిల్లాలచోటుచేసుకుంది.స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం, ఉత్తర 24 పరగణాల జిల్లాలోని బొంగావ్‌లోని పెట్రాపోల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కలియాని ఖేడాపారా గ్రామానికి చెందిన రేణు సర్కార్‌కు 60 ఏళ్లు. ఆమె భర్త కొన్నేళ్ల క్రితమే మరణించారు. సంతానం లేకపోవడంతో రేణు ఒంటరిగానే జీవిస్తున్నారు. గత కొంతకాలంగా ఆమె ఛాతి నొప్పితో బాధపడుతున్నారు. దాంతో ఆమె ఓ ప్రైవేట్ వైద్యుడు సూచించిన మందులను వాడారు. ఆ మందులు తీసుకున్న తర్వాత కొంతకాలం నొప్పి తగ్గినప్పటికీ, తాజాగా అది మరింత తీవ్రంగా మారింది. సోమవారం మధ్యాహ్నం ఛాతి నొప్పి ఎక్కువ కావడంతో ఆమె పరిస్థితి ఆందోళనకరంగా మారింది.సోదరి ఆసుపత్రికి తీసుకెళ్లారురేణు ఆరోగ్యం గురించి తెలుసుకున్న ఆమె సోదరి సరస్వతి సర్కార్ మరో గ్రామం నుంచి తనను చూసేందుకు వచ్చారు. పరిస్థితి బాగోలేకపోవడంతో అదే రోజు సాయంత్రం రేణును బొంగావ్ సబ్ డివిజనల్ ఆసుపత్రికి తీసుకెళ్లానని సరస్వతి అన్నారు. అక్కడ వైద్యులు ప్రాథమికంగా పరీక్షించి, రేణును ఆసుపత్రిలో చేర్చాలని సూచించినట్లు తెలిపారు. అడ్మిషన్ ప్రక్రియ కోసం పై అంతస్తులోని వార్డుకు వెళ్లాలని చెప్పినట్లు పేర్కొన్నారు. దీంతో రేణును తీసుకుని సరస్వతి అక్కడికి వెళ్లారని అన్నారు. అయితే అడ్మిషన్ ప్రక్రియలో భాగంగా ఆరోగ్య సిబ్బంది రేణు సర్కార్ ఆధార్ కార్డును అడిగారని తెలిపారు. తొందరలో ఇంటి నుంచి బయలుదేరేటప్పుడు ఆధార్ కార్డు తీసుకురావడం మర్చిపోయామని ఆమె ఆసుపత్రి సిబ్బందికి చెపినట్లు స్పష్టం చేశారు.కానీ ఆధార్ కార్డు లేకుండా రోగిని ఆసుపత్రిలో చేర్చుకోలేమని వైద్యులు, నర్సులు చెప్పారని ఆమె ఆరోపించారు. ఆ సమయంలో రేణు తీవ్ర ఛాతి నొప్పితో బాధపడుతున్నారని సరస్వతి తెలిపారు. రోగి పరిస్థితిని దృష్టిలో పెట్టుకుని వెంటనే చికిత్స ప్రారంభించాలని ఆమె వైద్య సిబ్బందిని కోరారని అన్నారు. అయినా ఆసుపత్రి సిబ్బంది అంగీకరించకపోవడంతో చివరకు సోదరితో కలిసి ఆధార్ కార్డు తీసుకురావడానికి ఆసుపత్రి నుంచి బయటకు వచ్చారని సరస్వతి తెలిపారు.

గణేష్ ఉత్సవాల్లో నిర్లక్ష్యం వద్దు



⏭తయారి కేంద్రాన్ని పరిశీలించిన ఎస్పై బైరు గోపి

టీ మీడియా,సెప్టెంబర్08,సింగరేణి(కారేపల్లి): గణేష్ నవరాత్రి ఉత్సవాల నేపథ్యంలో భద్రత విషయంలో ఏమాత్రం నిర్లక్ష్యం చేయకుండా నిబంధనలు కచ్చితంగా పాటించాలని కారేపల్లి ఎస్పై బైరు గోపి సూచించారు.మంగళవారం కారేపల్లి క్రాస్‌రోడ్డులోని వినాయక విగ్రహాల తయారీ,విక్రయ కేంద్రాన్ని ఆయన పరిశీలించారు.విగ్రహాల ఎత్తు,బరువు,తయారీకి ఉపయోగించిన సామగ్రి తదితర వివరాలను తయారీదారులను అడిగి తెలుసుకున్నారు.విగ్రహాలను తరలించే సమయంలో విద్యుత్ వైర్లు తగిలే ప్రమాదం లేకుండా ముందుగానే మార్గాన్ని పరిశీలించుకోవాలని సూచించారు.ముఖ్యంగా ఎత్తైన విగ్రహాల తరలింపులో మరింత అప్రమత్తంగా ఉండాలని,చిన్నపాటి నిర్లక్ష్యం కూడా ప్రమాదానికి కారణమవుతుందని హెచ్చరించారు.గణేష్ మండపాల నిర్వహణలో ఖమ్మం పోలీస్ కమిషనర్ సునీల్ దత్ సూచనలను నిర్వాహకులు పాటించాలని తెలిపారు.మండపాల వివరాలను తప్పనిసరిగా పోలీస్ పోర్టల్‌లో నమోదు చేసుకుని అనుమతులు పొందాలని సూచించారు.ఎస్పై వెంట కానిస్టేబుల్ శంకర్ ,సిబ్బంది తదితరులు ఉన్నారు.

ఉపాధ్యాయుల ప్రయాణ భారం



⏭విద్యార్థుల భవిష్యత్తుకు నష్టం!

టీ మీడియా ,సెప్టెంబర్ 8 ,ఆళ్లపల్లి : ఆళ్లపల్లి మండల పరిధిలో ఉన్న ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు తాము పనిచేసే ప్రాంతాల్లోనే నివాసముండాలనేది విద్యాశాఖ ప్రాథమిక నిబంధన. అయితే గ్రామీణ ప్రాంతాల్లో పాఠాలు చెప్పే ఉపాధ్యాయులు స్థానిక నివాసాన్ని విస్మరించి, సుదూర ప్రాంతాల నుంచి ప్రయాణాలు సాగిస్తున్నారు?రోజువారీ సుదీర్ఘ ప్రయాణాలు బోధనా రంగాన్ని తీవ్రంగా దెబ్బతీస్తున్నాయి. గంటల తరబడి ప్రయాణం చేసి బడికి చేరుకుంటున్న ఉపాధ్యాయులు తీవ్ర అలసటకు గురవుతుండటంతో, వారి ప్రభావం విద్యాబోధనపై ప్రత్యక్షంగా పడుతోంది.

సుదీర్ఘ ప్రయాణం

గ్రామీణ పాఠశాలల్లో పనిచేసే ఉపాధ్యాయులు పట్టణాలు, నగరాల నుంచి కార్లు, ద్విచక్ర వాహనాలు, ఆటోల్లో రోజూ పదుల కిలోమీటర్లు ప్రయాణిస్తున్నారు.?బడి సమయానికి చేరుకోవాలనే ఆరాటంలో గంటల తరబడి ప్రయాణించడంతో పాఠశాలకు వచ్చేసరికే తీవ్ర శారీరక, మానసిక అలసటకు గురవుతున్నారు. సమయానికి బడిలో బయోమెట్రిక్ హాజరు వేస్తున్నప్పటికీ, అలసట కారణంగా ఉపాధ్యాయులు తరగతి గదిలో ఉత్సాహంగా పాఠాలు చెప్పలేకపోతున్నారు.

?పిల్లల సందేహాలను నివృత్తి చేయడం, సృజనాత్మకంగా బోధించడం, బోధనా పరికరాలను ఉపయోగించడం వంటి విషయాల్లో వెనుకబడుతున్నారు.

విద్యార్థుల భవిష్యత్తుపై ప్రభావం

గ్రామీణ ప్రాంతాల్లోని పేద, నిరుపేద కుటుంబాలకు చెందిన విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలపైనే ఆధారపడతారు. ఉపాధ్యాయుల శ్రద్ధ తగ్గడంతో విద్యార్థుల ప్రాథమిక అక్షరాస్యత, గణిత నైపుణ్యాలు తీవ్రంగా దెబ్బతింటున్నాయి.?స్థానికంగా ఉండకపోవడం వల్ల పాఠశాల సమయం ముగియగానే ఉపాధ్యాయులు ఇళ్లకు తిరుగుప్రయాణం అవుతున్నారు. పాఠశాల సమయం తర్వాత విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించడం లేదా తల్లిదండ్రులతో సమావేశమై పిల్లల పురోగతిని చర్చించడం వంటివి పూర్తిగా తగ్గిపోయాయి.ఉపాధ్యాయులు తాము పనిచేసే విద్యా కేంద్రం (స్థానంలో) లేదా సంబంధిత గ్రామంలోనే నివాసం ఉండాలని విద్యాశాఖ స్పష్టమైన మార్గదర్శకాలు జారీ చేసింది. దీనివల్ల బడిపై ఉపాధ్యాయులకు పూర్తి పట్టు ఉండటంతో పాటు గ్రామీణవాతావరణంలో విద్యార్థులకు నిరంతరం అందుబాటులో ఉండే అవకాశం లభిస్తుంది. కానీ క్షేత్రస్థాయిలో ఈ నిబంధనను ఎవరూ పట్టించుకోవడం లేదు.విద్యాశాఖ అధికారులు (ఎంఈ ఓ /డి ఇ ఓ)కేవలం పాఠశాల సమయాల్లో హాజరు చూడటమే కాకుండా, ఉపాధ్యాయుల స్థానిక నివాసాలపై ఆకస్మిక తనిఖీలు చేపట్టాలి.గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధ్యాయులు నివసించేందుకు అనుకూలమైన వాతావరణం, వసతులను కల్పించే బాధ్యతను కూడా ప్రభుత్వం పరిశీలించాలి.ఉపాధ్యాయులు తమ బాధ్యతను గుర్తించి గ్రామాలోనే నివాసముంటూ, విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించి వారి భవిష్యత్తుకు బాటలు వేయాలని విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యావేత్తలు కోరుతున్నారు.

కూకట్‌పల్లిలో భారీ అగ్నిప్రమాదం..

⏭ఎగసిపడిన మంటలు

టీ మీడియా సెప్టెంబర్ 8, మేడ్చల్: జిల్లా పరిధిలోని కూకట్‌పల్లి ప్రశాంత్ నగర్ పారిశ్రామిక వాడలో మంగళవారం భారీ అగ్నిప్రమాదం సంభవించింది. స్థానికంగా ఉన్న ప్రింటింగ్ పరిశ్రమలో ఒక్కసారిగా మంటలు చెలరేగడంతో ఆ ప్రాంతంలో తీవ్ర భయాందోళనలు వ్యక్తమయ్యాయి. ప్రింటింగ్ పరిశ్రమ కావడం, లోపల భారీగా పెయింట్లు, కెమికల్స్, ద్రవపదార్థాలు మరియు కాగితపు నిల్వలు ఉండటంతో మంటలు వేగంగా వ్యాపించాయి. నిమిషాల వ్యవధిలోనే మంటలు పరిశ్రమ అంతటా విస్తరించి, ఆకాశాన్ని తాకేలా దట్టమైన పొగలు ఎగిసిపడ్డాయి. ప్రమాదాన్ని గమనించిన పరిశ్రమ కార్మికులు, స్థానికులు వెంటనే అగ్నిమాపక శాఖకు మరియు పోలీసులకు సమాచారం అందించారు.సమాచారం అందుకున్న వెంటనే అగ్నిమాపక సిబ్బంది పలు ఫైర్ ఇంజన్లతో సంఘటనా స్థలానికి చేరుకున్నారు. ప్రింటింగ్ ప్రెస్ లోపల ఉన్న పెయింట్స్, రసాయనాల వల్ల మంటల తీవ్రత ఎక్కువగా ఉండటంతో, వాటిని అదుపు చేయడానికి ఫైర్ సిబ్బంది తీవ్రంగా శ్రమిస్తున్నారు. మంటలు పక్కనే ఉన్న ఇతర పరిశ్రమలకు వ్యాపించకుండా జాగ్రత్త చర్యలు చేపడుతున్నారు.అదృష్టవశాత్తూ ప్రమాద సమయంలో లోపల ఉన్న కార్మికులు బయటకు పరుగులు తీయడంతో ప్రాణనష్టం తప్పిందని ప్రాథమిక సమాచారం ద్వారా తెలుస్తోంది. అయితే, పరిశ్రమలోని రూ. లక్షల విలువైన ప్రింటింగ్ మిషన్లు, కాగితపు నిల్వలు, పెయింట్లు అగ్నికి ఆహుతైనట్లు తెలుస్తోంది. ఘటనా స్థలానికి చేరుకున్న కూకట్‌పల్లి పోలీసులు కేసు నమోదు చేసి పరిశీలిస్తున్నారు. విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వల్ల ఈ ప్రమాదం జరిగిందా లేదా ఇతర కారణాలు ఏమైనా ఉన్నాయా అనే కోణంలో దర్యాప్తు జరుపుతున్నారు.



అశ్రిత్ గ్రూప్ వెబ్ డెవలపర్ పోస్టులకు



● యస్.బి.ఐ.టీ. విద్యార్థులు ఎంపిక

టీమీడియా ,సెప్టెంబర్ 8 , ఖమ్మం:

బెంగుళూరు కేంద్రంగా నడపబడుతున్న ప్రముఖ సంస్థ అశ్రిత్ గ్రూప్‌లో తమ కళాశాలకు చెందిన 6గురు విద్యార్థులు వెబ్‌డెవలపర్‌గా ఎంపికైనట్లు కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ తెలిపారు. మంగళవారం కళాశాల ఆవరణలో నిర్వహించిన ప్రాంగణ నియామకాలలో విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతూ లేఆఫ్‌ల కాలంలో కూడా తమ విద్యార్థులకు ఉద్యోగాలు అందించడంలో తమ వంతు కృషి చేస్తున్నామని, దొరికిన ఆవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగపరచుకోవాలని సూచించారు. సంస్థలో ఈకామర్స్ విభాగం అశ్రిత్ ఫ్రెష్, అశ్రిత్ ఇన్‌ఫోటెక్, సన్‌టెక్ సొల్యూషన్స్ వంటి ఐ.టి., ఐ.టి. అనుభంద సంస్థలు గ్రూప్‌గా కలిగి నిర్వహిస్తున్న అశ్రిత్ గ్రూప్‌లో తమ విద్యార్థులు ఉద్యోగాలు సాధించడం తమ కళాశాలకు గర్వకారణమని కళాశాల సెక్రటరీ అండ్ కరెస్పాండెంట్ డా॥ జి . ధాత్రి తెలిపారు. వెబ్‌డెవలపర్ నియామకాలకు గాను మొదట ఆన్‌లైన్ అస్సెస్‌మెంట్, టెక్నికల్ ఇంటర్వ్యూ, గ్రూప్ డిస్కషన్ మరియు హెచ్.ఆర్ ద్వారా 6గురుని ఎంపిక చేసినట్లు తెలిపారు. ఎంపికైన విద్యార్థులకు 3.8 నుండి 4.5 లక్షల వార్షిక ఆదాయం అందుతుందని కళాశాల వైస్ చైర్మన్ కె. శ్రీచైతన్య తెలిపారు .2019లో స్థాపించబడి ఐటి, బిజినెస్ సొల్యూషన్స్, ఈకామర్స్ వంటి విభాగాలలో సేవలందిస్తూ విస్తరిస్తున్న అశ్రిత్ గ్రూప్‌లో తమ విద్యార్థులు ఉద్యోగం సంపాదించటంలో తమ కళాశాలలోని నిరంతర కోడింగ్, అప్టిట్యూడ్, ఎంప్లాయబిలిటి స్కిల్స్‌ల శిక్షణ ఎంతగానో తోడ్పడిందని కళాశాల ప్రిన్సిపాల్ డా॥జి.రాజ్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఎంపికైన విద్యార్థులను అభినందించి శూభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అశ్రిత్ గ్రూప్ సి.ఈ.ఓ. యన్. ఫారూక్, మేనేజింగ్ డైరెక్టర్ యన్. పల్లవి, సీనియర్ హెచ్.ఆర్. సంకీర్తనతో పాటు కళాశాల అకడమిక్ డైరెక్టర్స్ గుండాల ప్రవీణ్ కుమార్, గంధం శ్రీనివాసరావు, డా॥ ఎ.వి.వి. శివ ప్రసాద్, టి.పి.ఒ. డా॥ యన్. సవిత, డా॥ జి. ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇంటి భూమి పూజ



టీ మీడియా, సెప్టెంబర్ 8, పెబ్బేరు:

వనపర్తి జిల్లా పెబ్బేరు మున్సిపాలిటీలోని 12వ వార్డులో లబ్ధిదారులు గంగారం సరస్వతి భర్త రాముడు దంపతులకు మంజూరైన ఇందిరమ్మ ఇంటికి మంగళవారం భూమి పూజ నిర్వహించారు ఈ కార్యక్రమానికి మున్సిపల్ చైర్మన్ అక్కి శ్రీనివాస్ గౌడ్ వైస్ చైర్మన్ సుమిత్ర ఎల్లారెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై భూమి పూజ నిర్వహించారు అనంతరం లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి సంబంధించిన ప్రొసీడింగ్ పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా చైర్మన్ అక్కి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ అర్హులైన ప్రతి పేద కుటుంబానికి సొంతింటి కలను నెరవేర్చడమే లక్ష్యంగా ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని పారదర్శకంగా అమలు చేస్తోందని తెలిపారు నియోజకవర్గ పరిధిలో అర్హులందరికీ సంక్షేమ ఫలాలు అందేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు తమకు ఇల్లు మంజూరు కావడంపై లబ్ధిదారులు గంగారం సరస్వతి రాముడు ఆనందం వ్యక్తం చేశారు నిరుపేదల ఇళ్ల కల నెరవేరుస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి నిరంతరం నియోజకవర్గ అభివృద్ధికి శ్రమిస్తున్న స్థానిక ఎమ్మెల్యే మేఘారెడ్డికి ధన్యవాదాలు తెలిపారు .ఈ కార్యక్రమంలో మార్కెట్ వైస్ చైర్మన్ విజయ వర్ధన్ రెడ్డి నాయకులు రాములు యాదవ్ రంగ నరసింహ గొల్ల వెంకట్ రాములు బోల్గరి రాజు వార్డు ఆఫీసర్ అశోక్ వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు తృటిలో తప్పిన పెను ప్రమాదం



● మంటల్లో కాలిబూడిదైన స్కూల్ బస్సు..!

టీమీడియా ,సెప్టెంబర్ 8 , హైదరాబాద్ బ్యూరో :

తెల్లాపూర్‌లోని మంథన్ ఇంటర్నేషనల్ స్కూల్‌కు చెందిన బస్సులో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. బస్సులోకి విద్యార్థులు ఎక్కుతున్న సమయంలో ఈ ఘటన చోటుచేసుకోవడంతో తీవ్ర కలకలం రేగింది. అప్రమత్తమైన సిబ్బంది వెంటనే పిల్లలను బస్సుకు దూరంగా తరలించడంతో పెను ప్రమాదం తప్పింది.

ఒకటో తరగతి విద్యార్థులు బస్సు ఎక్కుతున్న సమయంలో ఒక్కసారిగా మంటలు చెలరేగినట్లు సమాచారం. క్షణాల్లోనే మంటలు వేగంగా వ్యాపించడంతో బస్సు మొత్తం మంటల్లో చిక్కుకుంది. పరిస్థితిని గమనించిన సిబ్బంది వెంటనే స్పందించి విద్యార్థులను సురక్షిత ప్రాంతానికి తరలించారు. దీంతో విద్యార్థులకు ఎలాంటి ప్రమాదం జరగకుండా తప్పించుకున్నారు.అయితే మంటలు తీవ్రంగా వ్యాపించడంతో బస్సు పూర్తిగా కాలిపోయి బూడిదైంది. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపులోకి తీసుకువచ్చారు. దీంతో పెను ప్రమాదం తప్పింది. ఈ ఘటనపై విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. స్కూల్ బస్సుల నిర్వహణ, ఫిట్‌నెస్, భద్రతా ప్రమాణాలపై పాఠశాల యాజమాన్యం మరింత శ్రద్ధ పెట్టాలని కోరుతున్నారు. బస్సు సరైన కండిషన్‌లో లేకపోవడం వల్లే ప్రమాదం జరిగి ఉండొచ్చని కొందరు తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. అంతేకాకుండా గతంలోనూ ఇదే పాఠశాలకు చెందిన మరో బస్సు మంటల్లో దగ్ధమైన ఘటన జరిగిందని గుర్తు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో పాఠశాలలోని అన్ని బస్సుల ఫిట్‌నెస్, నిర్వహణపై అధికారులు సమగ్రంగా తనిఖీ చేయాలని తల్లిదండ్రులు డిమాండ్ చేస్తున్నారు.తృటిలో తప్పిన ప్రమాదంమంటలు చెలరేగిన సమయంలో బస్సులో విద్యార్థులు ఉండి ఉంటే పరిస్థితి మరింత ప్రమాదకరంగా మారేదని తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అదృష్టవశాత్తూ పిల్లలను వెంటనే బస్సు నుంచి దూరంగా తరలించడంతో ఎలాంటి ప్రాణనష్టం జరగలేదు. స్కూల్ బస్సుల్లో అగ్ని ప్రమాదాలను ఎదుర్కొనేందుకు అవసరమైన భద్రతా పరికరాలు, ఫైర్ ఎక్స్‌టింగ్విషర్లు, అత్యవసర ద్వారాలు తదితర ఏర్పాట్లు సక్రమంగా ఉన్నాయా అనే అంశంపైనా ఇప్పుడు ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఈ ఘటనకు అసలు కారణం ఏమిటి? బస్సు ఫిట్‌నెస్ సక్రమంగా ఉందా? గతంలోనూ ఇలాంటి ఘటన జరిగిందన్న తల్లిదండ్రుల ఆరోపణల్లో వాస్తవం ఎంత? అనే అంశాలపై సంబంధిత అధికారులు, పాఠశాల యాజమాన్యం నుంచి స్పష్టత రావాల్సి ఉంది.పిల్లల భద్రత విషయంలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావులేకుండా స్కూల్ బస్సుల ఫిట్‌నెస్, నిర్వహణపై అధికారులు కఠినంగా వ్యవహరించాల్సిన అవసరం ఉందని తల్లిదండ్రులు కోరుతున్నారు.

భక్త రామదాసు మోటార్లు ప్రారంభం

టీ మీడియా సె,ప్టెంబర్ 8, కూసుమంచి:

రైతుల విజ్ఞప్తి మేరకు కూసుమంచి మండలం ఎర్రగడ్డ తండా వద్ద గల భక్త రామదాసు ప్రాజెక్టు విద్యుత్తు మోటార్లను పెట్టకేలకు మంగళవారం ఇరిగేషన్ శాఖ అధికారులు ప్రారంభించారు.రైతుల పంటలు ఎండిపోకుండా, సాగునీరు అందించి కాపాడాలని, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సూచనల మేరకు అధికారులు ఈ చర్యలు చేపట్టారు. దీంతో ప్రాజెక్టు పరిధిలోని ఆయకట్టు సాగు పంటలైనవరి, పత్తి, మిర్చి తదితర పంటలు సాగు చేస్తున్న రైతులకు ఎంతో దోహద పడనుంది.

స్వయంగా రైతైన మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కి రైతు బాధలు తెలిసి ఉండడంతో, ఇబ్బందులను గుర్తించి తక్షణ సాగునీటి సరఫరా చర్యలు చేపట్టి, వ్యవసాయానికి అండగా నిలుస్తున్న మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కి, కూసుమంచి మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బజ్జూరి వెంకటరెడ్డి, పాలేరు గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వట్టి శ్రీనివాసరెడ్డి, నరసింహుల గూడెం గ్రామ సర్పంచ్ సరితబిలింగయ్య, ఎర్రగడ్డ తండ సర్పంచ్ జరుపుల శ్రీను, తదితర రైతులు, ప్రజా ప్రతినిధులు,అభినందనలు తెలిపారు.

టూరిజం నోడల్ అధికారినిగా అనూష



పర్యాటక అధికారిగా ఉన్న పరాధామ రెడ్డి జిల్లా యువజన, క్రీడల.అధికారిగా కొనసాగనున్నారు.

టీమీడియా ,సెప్టెంబర్ 8 , భద్రాద్రి కొత్తగూడెం:

జిల్లా టూరిజం నోడల్ అధికారినిగా జిల్లా పంచాయతీ అధికారిగా విధులు నిర్వహిస్తున్న గ్రూప్ – 1 అధికారిణి అనూషకు అదనపు బాధ్యతలు అప్పగిస్తూ జిల్లా కలెక్టర్ అంకిత్ మంగళవారం ఉత్తర్వులు విడుదల చేసారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం చీఫ్ సెక్రటరీ నిర్వహించిన సమావేశంలో పర్యాటక రంగం అభివృద్ధి చేయాలనే సంకల్పంతో భద్రాద్రి జిల్లాలో పర్యాటక రంగ అభివృద్ధి కోసం అనుష ను నియమించారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న పర్యాటక ప్రాంతాలను గుర్తించి, ప్రణాళికలు రూపొందించి, వాటి ప్రతిపాదనలు సిద్ధం చేసి ప్రభుత్వానికి నివేదిక రూపంలో అందిస్తూ పర్యాటక అభివృద్ధికి నోడల్ అధికారి పనిచేయాలని జిల్లా కలెక్టర్ తెలిపారు.ప్రస్తుతం

మత్తు ఇంజక్షన్ల అక్రమ దందాపై పోలీసుల ఉక్కుపాదం



● ఐదుగురు నిందితులు అరెస్ట్

టీమీడియా ,సెప్టెంబర్ 8 , అమరావతి బ్యూరో :

రాష్ట్రంలో యువతను పక్కదారి పట్టిస్తున్న మత్తు ఇంజక్షన్ల ముఠాపై పోలీసులు గట్టి నిఘా పెట్టారు. అక్రమంగా మత్తు ఇంజక్షన్లను విక్రయిస్తున్నట్లు వచ్చిన సమాచారంతో రంగంలోకి దిగిన ప్రత్యేక బృందాలు పలు మెడికల్ ఏజెన్సీలు, మందుల దుకాణాల్లో విస్తృత తనిఖీలు చేపట్టాయి. ఈ కేసులో కీలక సూత్రధారులతో పాటు ఐదుగురు నిందితులను అదుపులోకి తీసుకున్న పోలీసులు, నెట్‌వర్క్ వెనుక ఉన్న పెద్ద తలకాయల కోసం విచారణ జరుపుతున్నారు.మత్తు ఇంజక్షన్లు కొనుగోలు, విక్రయం కేసులో పోలీసులు విచారణ చేపట్టారు. మెడికల్ ఏజెన్సీలు, మందుల దుకాణాలలో పోలీసులు విస్తృత తనిఖీలు చేపట్టి ఐదుగురు నిందితులను అదుపులోకి తీసుకున్నారు. ఈ నేపథ్యంలో మంగళవారం జంగారెడ్డిగూడెం సర్కిల్ కార్యాలయంలో డీఎస్పీ మీడియా సమావేశాన్ని నిర్వహించారు. జంగారెడ్డిగూడెం పట్టణంలోని శ్రీ లక్ష్మీ శ్రీనివాస మెడికల్ ఏజెన్సీ యజమాని లక్ష్మణ సాయి కిషోర్ 20000 ట్రేమడాల్ ఇంజక్షన్లను దిగుమతి చేసుకొని డాక్టర్ల ప్రిస్క్రిప్షన్ లేకుండా అక్రమంగా విక్రయించిన ఘటనలో అతడిని కొద్ది రోజుల క్రితం ఎన్డీపీఎస్ యాక్టు కింద జంగారెడ్డిగూడెం పోలీసులు అరెస్టు చేశారు.విచారణ నేపథ్యంలో అతడి వద్ద నుంచి జ్యోతిక పెద్దింటి మెడికల్ ఏజెన్సీ నిర్వాహకుడు ఏలూరు సతీష్, రూపా పెద్దింటి మెడికల్స్ ఏజెన్సీ ఏలూరి దుర్గాప్రసాద్, దేవ రాజశేఖర్, చిరు మెడికల్స్ తమ్మిశెట్టి చిరంజీవి, శ్రీ భవాని మెడికల్ ఏజెన్సీస్ చెందిన మాధవరపు శివకృష్ణలు కొనుగోలు చేసిన విషయం తెలుసుకున్న పోలీసులు గత రెండు రోజులుగా ఆయా ఏజెన్సీలు, దుకాణాల వద్ద తనిఖీలు చేపట్టారు. తనిఖీల్లో భాగంగా ఐదుగురు నిందితుల వద్ద నుంచి 880 మత్తు ఇంజక్షన్లు ఉన్నట్లు గుర్తించారు. దీంతో వారిని మంగళవారం అరెస్టు చేసి కోర్టులో హాజరు పర్సనల్ ఉన్నట్లు డీఎస్పీ వెల్లడించారు.

పత్రాలు సమర్పించాలి



టీ మీడియా, సెప్టెంబర్ 8, అత్మకూరు:

వనపర్తి జిల్లా అత్మకూర్ మున్సిపాలిటీ పరిధిలో సర్ కార్యక్రమంలో భాగంగా జారీ చేసిన నోటీసుల పంపిణీ కార్యక్రమాన్ని మున్సిపల్ కమిషనర్ ఎ. నరేష్ కుమార్ మేనేజర్ సీతా నాయక్ క్షేత్రస్థాయిలో పరిశీలన నిర్వహించారు.ఈ సందర్భంగా నోటీసులు అందుకున్న వ్యక్తుల వివరాలను పరిశీలించి. నోటీసు అందుకున్న ప్రతి వ్యక్తి తమకు కేటాయించిన విచారణ తేదీన సంబంధిత నోటీసులో పేర్కొన్న పత్రాలు/ఆధారాలను తప్పనిసరిగా సమర్పించాలని కమిషనర్ సూచించారు.విచారణ తేదీన హాజరై అవసరమైన పత్రాలను సమర్పించడం ద్వారా తమ వివరాల పరిశీలన ప్రక్రియను సకాలంలో పూర్తి చేసుకోవాలని ప్రజలకు సూచించారు.ప్రజలు సర్ ప్రక్రియకు సహకరించి, నిర్ణీత తేదీలో సంబంధిత పత్రాలతో హాజరు కావాలని మున్సిపల్ కమిషనర్ కోరారు.

వివాహిత ఆత్మహత్య



టీ మీడియా సె,ప్టెంబర్ 8, మహబూబాబాద్:

జిల్లా కేంద్రంలో తీవ్ర విషాదం చోటుచేసుకుంది.వరంగల్ జిల్లా నెక్కొండ మండలం బొల్లికొండ గ్రామానికి చెందిన అఖిల (20)కు రెండేళ్ల క్రితం మహబూబాబాద్‌లోని హౌసింగ్ ఫైనాన్స్ మేనేజర్ బాణోత్ హుస్సేన్‌తో పెళ్లైంది. వీరికి ఒక పాప ఉంది.ఇటీవల పుట్టింటికి వెళ్లిన అఖిల, పాప ఏడుస్తుండటంతో భర్తకు చూపించి మాట్లాడించేందుకు ఈ నెల 2న వీడియో కాల్ చేసింది. అయితే హుస్సేన్ కాల్ లిఫ్ట్ చేయకపోవడంతో తీవ్ర మనస్తాపం చెందిన అఖిల, వెంటనే మహబూబాబాద్‌లోని అత్తగారింటికి వచ్చి ఎలుకల మందు పేస్ట్ తిన్నది.ఆస్పత్రిలో చికిత్స పొందుతూ సోమవారం తెల్లవారుజామున మృతిచెందింది. పోలీసులు కేసు నమోదు చేశారు.